# కుట్రల కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పండి

## తాండూరు ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి



ప్రచారంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి

బషీరాబాద్, నవంబర్ 23 : కుట్రల కాంగ్రెస్‌కు ఎన్నికల్లో బుద్ధి చెప్పాలంటూ తాండూరు బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి రోహిత్‌రెడ్డి పిలుపునిచ్చాడు. ఎప్పటికైనా ఇంటోడు ఇంటోడే..బయటోడు బయటోడే అది గుర్తు పెట్టుకొని ఓటు వేయాలన్నారు. గురువారం మండల పరిధిలోని కంసాన్‌పల్లి, గొట్టిగఖుర్దు, గొట్టిగకలాన్, కాంశీపూర్, తదితర గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కర్ణాటకలో ఒక శాతం కూడా పెన్షన్ ఇవ్వడం లేదన్నారు. తెలంగాణలో 57 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరికీ పెన్షన్ ఇస్తున్నట్లు గుర్తు చేశారు. దేశంలోనే సంక్షేమ పథకాలకు పెద్దపీట వేసిన ఘనత తెలంగాణకు దక్కుతుందని తెలిపారు. రైతులకు ఉచితంగా 24 గంటల నాణ్యమైన కరెంట్ ఇస్తున్న రాష్ట్రం తెలంగాణ అని స్పష్టం చేశారు. ప్రభుత్వం ఏర్పాటు కాగానే రూ. 2016 గా పింఛను రూ. 5016గా చేయనున్నట్లు తెలిపారు. సౌభాగ్య లక్ష్మి పథకం ద్వారా ప్రతి మహిళకూ రూ. మూడు వేలు ఇవ్వనున్నట్లు తెలిపారు. రేషన్ దుకాణాల ద్వారా దొడ్డు బియ్యం బదులు సన్నబియ్యం అందించబోతున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ అభ్యర్థి మన ఊరు, మన ప్రాంతానికి చెందిన వాడు కాదని, ఎప్పటికైనా ఇంటోడు ఇంటోడే..బయడోడు బయటోడేనని మరోసారి గుర్తు చేశారు. ప్రచార కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు నర్సిరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ శంకర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ వెంకట్‌రాంరెడ్డి, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, కృష్ణ తదితరులు ఉన్నారు.



కంసాన్‌పల్లిలో నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్న గ్రామస్తులు

# ఉధృతంగా బీఆర్ఎస్ ప్రచారం



ఇంటింటి ప్రచారంలో ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి సతీమణి ఆర్తిరెడ్డి



తాండూరు: ఇంటింటి ప్రచారంలో ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి తల్లి ప్రమోదిని

తాండూరు, నవంబర్ 23: తొమ్మిదిన్నరేండ్లలో తాండూరు నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమమే ప్రధాన అస్త్రాలుగా ఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్ నేతలు జోరుగా ప్రచారం చేస్తున్నారు. ఉదయం నుంచి రాత్రి వరకు తాండూరు బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డితో పాటు కుటుంబ సభ్యులు, గులాబీ పార్టీ శ్రేణులు విస్తృతంగా ఎన్నికల ప్రచారం చేస్తున్నారు. ప్రతి గడపకూ మ్యానిఫెస్టోను చేరుస్తూ ఓట్లు అభ్యర్థిస్తున్నారు. గురువారం తాండూరు పట్టణంలో రోహిత్‌రెడ్డి సతీమణి ఆర్తిరెడ్డి ప్రచారం చేయగా తల్లి ప్రమోదిని పెద్దేముల్ మండలంలోని పల్లెల్లో ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2014కు ముందు, ఆ తర్వాత తెలంగాణ రాష్ట్రంతో పాటు తాండూరు నియోజకవర్గంలో జరిగిన ప్రగతిని చూసి ఓటేయండని కోరారు. తొమ్మిదిన్నరేండ్లలో తాండూరు నియోజకవర్గంలో రూ.1672.49 కోట్ల అభివృద్ధి పనులు, రూ.1648.12 కోట్ల సంక్షేమ పథకాలు రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు అందించినట్లు తెలిపారు. తాండూరు పట్టణ అభివృద్ధి పనులకు రూ.1191.86 కోట్లు, తాండూరు మండలంలో అభివృద్ధి పనులకు రూ.236.14 కోట్లు, యాలాల మండలంలో అభివృద్ధి పనులకు 97.77 కోట్లు, బషీరాబాద్ మండలంలో అభివృద్ధి పనులకు 68.18 కోట్లు, పెద్దేముల్ మండలం అభివృద్ధి పనులకు రూ.78.54 కోట్లు ఖర్చు చేసినట్లు తెలిపారు. రోహిత్‌రెడ్డిని మళ్లీ గెలిపించండి.. అందరూ గర్వపడేలా పనిచేస్తామని హామి ఇచ్చారు. ప్రతిపక్ష పార్టీ నేతల అసత్య మాటలను ప్రజలు నమ్మరాదని, ప్రజా సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధికి నిరంతరం పాటు పడుతున్న బీఆర్ఎస్ పార్టీకి ప్రజలు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో రోహిత్‌రెడ్డిని గెలిపించాలని కోరారు.

**పెద్దేముల్:** మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు జోరుగా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. గురువారం ఎన్నికల ప్రచారంలో భాగంగా బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వ పథకాలను, బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను ఇంటింటికీ తిరిగి ప్రజలకు వివరించారు.ఆయా గ్రామాల్లో నిర్వహించిన ప్రచారంలో బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ తాండూరు నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసిన రోహిత్ రెడ్డిని ఈ నెల 30న జరుగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలిపించాలను ప్రజలను కోరారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



పెద్దేముల్ : గోపాల్‌పూర్‌లో ప్రచారం చేస్తున్న నాయకులు



పెద్దేముల్ మండంలోని నాగులపల్లిలో...

# సీఎం సభకు వెళ్లిన గులాబీశ్రేణులు

ధారూరు/ మర్పల్లి నవంబర్ 23; వికారాబాద్‌లో గురువారం నిర్వహించిన సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభకు ధారూరు, మర్పల్లి, బంట్వారం మం డలాల పరిధిలోని వివిధ గ్రామాల నుంచి పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీగా వెళ్లారు. ధారూరు మండల పరిధిలోని కేరెళ్లి, ధారూరు, కొండా పూర్ కలాన్, కుక్కింద, రుద్రారం, అవుసుపల్లి, మోమిన్ కలాన్, నాగారం, హరిదాస్‌పల్లి, నాగసముందర్, తదితర గ్రామాల నుంచి వెళ్లారు. ఆయా మండలాల గ్రామాల నుంచి వివిధ వాహనాల్లో పెద్ద ఎత్తున ర్యాలీతో వికారాబాద్‌కు బయలు దేరారు.



ధారూరు: కొండాపూర్‌కలాన్ గ్రామం నుంచి..



మర్పల్లి: తుమ్మలపల్లి నుంచి వికారాబాద్‌కు వెళుతున్న నాయకులు



ధారూరు మండలంలోని నాగారం గ్రామం నుంచి..



ధారూరు: ధర్మాపూర్ గ్రామం నుంచి మహిళలు..



నాగుసాన్ పల్లి గ్రామం నుంచి సీఎం సభకు వెళుతున్న ప్రజలు



సభా ప్రాంగణం వద్దకు చేరుకున్న గులాబీశ్రేణులు



మర్పల్లి: సీఎం సభకు వెళ్లిన పెద్దాపూర్ ప్రజలు, బీఆర్ఎస్ శ్రేణులు